Process Safety Beacon
Messages for Manufacturing Personnel
www.aiche.org/ccps/process-safety-beacon

An AIChE Technology Alliance
CCPS
Center for Chemical Process Safety
aiche.org/ccps

This issue sponsored by
ioMosaic®
Minimizing risk. Maximizing potential.®
www.iomosaic.com

# హాని జరగడానికి అవకాశలు ఉన్న విషయాన్ని గుర్తించడము అత్యంత ముఖ్యమైన భద్రతా భాగము

జూన్ 2023






- సల్ఫ్యూరిక్ ఆసిడ్‌ను నిర్వహించే ప్రక్రియ ప్రాంతము గుండా వెళుతున్న ఒక వ్యక్తి నైట్రోజన్ హోస్‌ను తీయుటకు సిద్ధమవుతున్న ఆపరేటర్‌ని గమనించాడు. ఆపరేటర్ ఆ ప్రాంతానికి అవసరమైన పూర్తి వ్యక్తిగత సంరక్షణ కవచాలు (పిపిఇ) ధరించలేదు, ఇందులో ఫేస్‌షీల్డ్ కూడా ఉంది. ఆ వ్యక్తి ఆగి పరిస్థితిని ఎత్తి చూపాడు మరియు ఆపరేటర్ ఇష్టపూర్వకముగా ఫేస్‌షీల్డ్‌ను ధరించాడు. ఆ వ్యక్తి కొద్దిగా ముందుకు వెళుతుండగా సల్ఫ్యూరిక్ ఆసిడ్ ఏరియా నుండి ఏదో లీకు అగుతున్న ధ్వనిని విన్నాడు. ఆ వ్యక్తి తిరిగిచూడగా ఆపరేటర్ శరీరముపై సల్ఫ్యూరిక్ ఆసిడ్ పడినట్లు గమనించి సేఫ్టీ షవర్ దగ్గరకు తీసుకొనివెళ్ళాడు.
- నైట్రోజన్ హోస్‌ను తీస్తుండగా దానిలోకి బేకప్ అయిన సల్ఫ్యూరిక్ ఆసిడ్ ఆపరేటర్ ముఖము మరియు శరీరముపై చిమ్మింది. సరైన వ్యక్తిగత సంరక్షణ కవచాలును ధరించడము వలన ఆపరేటర్ మెడమీద చిన్నపాటి ఖాళీన గాయాలతో బయటపడ్డాడు.
- సంఘటన పరిశీలినలో ఆపరేటర్ ధరించిన ఫేస్‌షిల్డ్ తీవ్రముగా తుప్పుపట్టింది మరియు ఆసిడ్ చిమ్మిన మధ్య భాగములో గట్టి మరక ఏర్పడింది. ఆ సమయములో ఆపరేటర్ ఫేస్‌షిల్డ్ ధరించికపోతే తీవ్రగాయాలై కంటి చూపును కోల్పోయి ఉండేవాడు.
- ఎందువలన మొదటి వ్యక్తి ఆగి ఆపరేటర్‌ను వ్యక్తిగత సంరక్షణ కవచాలను వేసుకోమని చెప్పాడు? ఏదో హాని జరగబో తున్నట్లు ఊహించాడు. ఆ వ్యక్తి అది నైట్రోజన్ హోస్ అయిన ప్పటికి అందులో ఆసిడ్ ఉండవచ్చు అని ఊహించాడు.

## మీకు తెలుసా?

- హాని జరగవచ్చు అని ఊహించడము అంటే ఏమిటి? అంటే మిలో ప్రతి ఒక్కరు
- మీరు పనిచేస్తున్న ప్రదేశంలో ఉన్నటువంటి రసాయనాలు మరియు వాటి ప్రొసెస్ కండిషన్స్ (ప్రేషరు, వేడి, ఇతరములు...) తెలుసుకోని ఉండవలెను.
- ప్రతినిత్యము బలహీనతలను పరిశీలిస్తు, వాటి వలన జరగబోవు అనర్ధాలను గుర్తించి అంటే చిన్నగా ఉన్న లీకు పెద్దదిగా అయ్యి లైను వైఫల్యము చెందవచ్చని ఊహించాలి.
- ఫ్లాంటు భద్రతా పనితీరు చక్కగా ఉన్నపటికి అప్రమత్తముగా ఉండాలి.
- మన నిత్య జీవితములో ఏదైనా జరగవచ్చు అనే ఊహవలనే వాతావరణము సరిగ్గా లేనప్పుడు డ్రైవింగ్ స్పీడ్ తగ్గించడము లేక నిచ్చేన మీద నిలుచుని పని చేసేటప్పుడు మరింత జాగ్రత్తగా పని చేయడము జరుగుతుంది.
- మీరు గమనించే ఉంటారు మనము కంగారులో ఉన్నప్పుడు ఏదైనా హాని జరగవచ్చు అని ఊహించడము మరచిపోతుంటాము. దాని వలన సరియైన వ్యక్తిగత సంరక్షరణ కవచాలను వాడటము మరచిపోతుంటాము.
- కొత్తగా చేరినటువంటి ఉద్యోగులు వాళ్ళ పాత కంపెనీలో గల అలవాట్లను ఆచరిస్తుంటారు. అటువంటి వారికి కొత్త ఉద్యోగములో ఉన్నటువంటి ప్రమాదాల గుర్చి తేలియపరచాలి.
- మీ ఫ్లాంటు ప్రొసెస్ భద్రతా సంస్కృతిలో గల బలహీనతలను గుర్తించడము ముఖ్యమైన లక్షణముగా మార్చండి.

## మీరు ఏమి చెయ్యాలి?

- మీరు ప్రమాదకరముగా పని చేస్తున్నవారిని గుర్తిస్తే, వారిని ఆపి ప్రొసీజర్స్ అనుసరిస్తున్నారా లేదా అని అడగండి మీరు ఇతరుల ప్రాణాన్ని రక్షించిన వారవుతారు.
- మిమ్మల్ని ఎవరైన పని ఆపి, ఎలా చేస్తారు ఆ పని అని అడిగితే సమర్థించుకోకండి. వారు మీ జాగ్రత్త కోసం చెపుతున్నారు. వారి ప్రశ్నలకు సావధానముగా జవాబు ఇవ్వండి మరియు వారిచ్చే సలహాలను స్వీకరించండి, మీ భద్రతపై వారు చూపించే శ్రద్ధకు వారికి కృతజ్ఞతలు తెలపండి.
- మీ పని ప్రాంతంలో కొత్త ఉద్యోగులు వస్తే, మీ ఫ్లాంటు ప్రమాదాల గురించి వివరించుట, వాటి నివారణ చర్యల గురించి చెప్పండి. వారిని భద్రతగా ఉండేలా చూడండి.
- ఇక్కడ ప్రమాదము ఎప్పుడూ జరగదు అని ఆలోచించకండి, జరగవచ్చని గుర్తెరండి.

**హాని జరగడానికి అవకాశము ఉన్న విషయాన్ని గుర్తించడము మీ ప్రొసెస్ సేఫ్టీ వెయ్యి కళ్ళలాంటిది.**

©AIChE 2023. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for any commercial purpose without express written consent of AIChE is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or +1 646-495-1371.